# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 27 నవంబర్ 2023 8 పేజీలు




## పారదర్శకంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ

- ఎలక్షన్ స్పెషల్ అబ్జర్వర్ అజయ్ నాయక్

సూర్య జగిత్యాల ప్రతినిధి



(వివరాలు 2లో)

# కాంగ్రెస్ వస్తే రైతుల మెడకు ఉరి

- ఆ పార్టీలో 12 మంది ముఖ్యమంత్రులు
- అభ్యర్థులనే కాదు పార్టీలను చూడాలి
- రాష్ట్రంలో బిఆర్ఎస్ గాలి వీస్తోంది
- మూడోసారి ప్రభుత్వ ఏర్పాటు ఖాయం
- జగిత్యాల వేములవాడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్

సూర్య జగిత్యాల - వేములవాడ

2లో




## ప్రచారం స్పీడ్ పెంచిన ప్రధాన పార్టీలు

- చివరి దశకు చేరుకున్న ప్రచారం

- ప్రచారానికి రెండు రోజుల సమయం మాత్రమే ..

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సమయం నుండి ఇప్పటి వరకు ప్రతి రోజు ప్రధాన రాజకీయ పార్టీలు ముమ్మరంగా ప్రతి గ్రామం తిరుగుతూ ప్రచారం చేశారు.ప్రచారం చివరి దశకు చేరుకున్నది. ప్రచారం చేసుకోవటానికి సోమ వారం, మంగళవారం ఈ రెండు రోజులు మాత్రమే అవకాశం ఉన్నది. కావున ఇప్పటి వరకు చేసిన ప్రచారం ఒక ఎత్తు అయితే ఈ రెండు రోజులు చేసే ప్రచారం మరో ఎత్తు కాబోతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటి వరకు అన్ని గ్రామాలు ఒకటి రెండు సార్లు తిరుగుతూ ప్రజలను కలిసి తమ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు మండలం లోని ప్రధాన పార్టీల నాయకులు కూడా తీరిక లేకుండా ప్రజల మధ్య లోనే ఉంటూ పూర్తి స్థాయిలో ప్రచారం ను కొనసాగిస్తున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు మా పార్టీ అభ్యర్థి గెలుస్తడు మా పార్టీ గెలవబోతుంది అని అన్ని ప్రధాన పార్టీలు దీమాగా ఉన్నారు. మిగిలిన రెండు రోజుల సమయం లో ప్రధాన పార్టీలు ఏ విధంగా ప్రచారం చేయబోతున్నారు. ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారో రానున్న రోజులలో తెలియనుంది.



## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది

## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించు కునేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల



పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఈ నెల 29 వ తేదీ లోగా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేలా చూడాల న్నారు. ఆదివారం కలెక్టరేట్ లో పోస్టల్ బ్యాలెట్ , హెూమ్ ఓటింగ్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ ఏర్పాట్లు, డిస్ట్రిబ్యూషన్ కు కావల్సిన బస్సులు, కౌంటింగ్ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటికే ఓటర్లందరికి ఓటరు సమాచారం స్లీప్ ల పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, వేములవాడ ప్రభుత్వ హై స్కూల్ లో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కౌంటింగ్ కు, రిసెప్షన్ పక్కగా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్,మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం, డిపిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే రైతుల మెడకు ఉరి

**- ఆ పార్టీలో 12 మంది ముఖ్యమంత్రులు - కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేసేదేమి లేదు - అభ్యర్థులనే కాదు పార్టీలను చూడాలి**
**- రాష్ట్రంలో బి ఆర్ ఎస్ గాలి వీస్తోంది - మూడో సారి ప్రభుత్వ ఏర్పాటు ఖాయం - జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసిఆర్**

**సూర్య జగిత్యాల**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల మెడకు ఉరే అని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. జగిత్యాల పట్టణం వాణీ నగర్ లోని గీతా విద్యాలయం ప్రాంగణంలో ఆదివారం సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు తారీకు దుకాణం బందు కాదు దుకాణం చాల్ అయితది అన్నారు. అభ్యర్థులనే కాదు పార్టీలను చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బి ఆర్ ఎస్ పార్టీ పుట్టిందన్నారు. ఉన్న తెలంగాణను ఉడకొట్టింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఉపాధి లేదు, గల్ఫ్ వలసలు పెరిగినాయని, రైతులు గోస పడ్డారన్నారు. తెలంగాణ దుఃఖానికి కారణం కాంగ్రెస్ పార్టీ అన్నారు. అవకాశం వాదం తప్ప మరేమీ లేదు కాంగ్రెస్ కు అని ఆరోపించారు. ప్రజలకు వంటలు చేసి బువ్వ తయారు చేస్తే మేము వడ్డిస్తం అనట్లు ఉంది కాంగ్రెస్ పార్టీ తీరు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తుందంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం లో ఏమైంది యువకుల నేత్తురు కారింది అన్నారు. వారి ప్రభుత్వంలో 200 ఉన్న పెన్షన్ వెయ్యి చేశాం. మళ్ళీ రెండు వేలు చేశాం, మళ్ళీ అధికారం లోకి వస్తె 5 వేలు ఇస్తాం అన్నారు. దేశంలో నీటి పన్ను లేని ఎకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతు బంధు పథకం పుట్టించింది కేసీఆర్, ఇండియా లో ఎక్కడ కూడా ఇలాంటి పథకం లేదు అన్నారు. హెలికాప్టర్ పైనుంచి చూస్తే ఎక్కడ చూసినా ధాన్య%శీ% రాసులే కనిపిస్తున్నాయన్నారు. రైతు బందు దుబారా అని ఉత్తం కుమార్ రెడ్డి అంటున్నారు, 24 గంటల కరెంట్ వద్దు మూడు గంటలు చాలు అని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అంటున్నాడు. కాంగ్రెస్ కు ఓటేస్తే మల్లి కరంటు




కష్టాలు, రైతులకు పంటల పెట్టుబడికి ఇబ్బందులు తప్పవన్నారు. మూడు సంవత్సరాలు నెత్తి పల్గొట్టుకుని ధరణి తెచ్చిన, రైతులు దానిని ఉంచుకుంటరా ఉంచుకొరో మీ ఇష్టం అన్నారు. రాహూల్ గాంధీ కి వ్యవసాయం ఉన్నదో లేదో తెలియదు కాని ధరణి తీసి వేస్తే చాలా ప్రమాదం అన్నారు. ధరణి తో భూముల రెట్లు పెరిగాయని, మోసాల నుంచి ఉపశమనమే ఈ ధరణి అన్నారు. అలాంటి ధరణిని బంగాలాఖాతంలో కలుపుతమం టున్నారు సమ్మతమేనా అన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే బి ఆర్ ఎస్ పార్టీ పది యేండ్ల నుంచి నేను కష్టపడింది బూడిద ల పోసిన పన్నిరే అన్నారు. ఆ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి తో అయ్యేది ఏమి లేదని, కాంగ్రెస్ లో 12 మంది సీఎం లు ఉన్నారని అందులో జీవన్ రెడ్డి మాట వినేవారు ఉన్నారా అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం కరీంనగర్ అంత పెద్ద పట్టణం అయితది అన్నారు. రాష్ట్రంలో గాలి బి ఆర్ ఎస్ కే ఉంది. 100 శాతం బిఆర్ఎస్ గెలుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే బి ఆర్ ఎస్ అభ్యర్థి డా. సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాకు పదవి కోసం తెలంగాణ కాదు, పేదరికం లేని రాష్ట్రంగా,వంద శాతం అక్షాస్యత పెంచే తెలంగాణ, పంటలు పండే తెలంగాణ కావాలి అన్నారు. చాలా క్లియర్‌గా జగిత్యాలలో చెబుతున్నా. చాలా మందికి తెలుస్త లేదు. నాకేం కావాలి..? తెలంగాణ తెచ్చిన పేరే ఆకాశమంత పెద్దది. దాన్ని మించిన పదవి ఉన్నదా? అయినా మీరు మన్నించి ఇచ్చారు కాబట్టి రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసినా. నా అంత ఎక్కువ కాలం పని చేసిన తెలుగు ముఖ్యమంత్రి ఎవడూ లేడు. ఈ కీర్తి చాలు నాకు' అన్నారు. నేను కొట్లాడేది నా పదవి కోసం కాదు. ఖచ్చితంగా తెలంగాణ వందకు వందశాతం పేదరికం లేని తెలంగాణ కావాలి. అది నా పంథం. కేరళ రాష్ట్రం మాదిరిగా వందశాతం అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కావాలి. రైతాంగం గుండెమీద చేయి వేసుకొని ఆ హాయిగా నిద్రపోయి బ్రహ్మాండమైన పంటలు పండే తెలంగాణ కావాలి. తెలంగాణలో ప్రతి ఇంచుకు నీళు రావాలి. దాని కోసం తండ్లాడున్నాం తప్పితే ఈ పదవి కోసం కాదు. నాకు 70 ఏళ్ల వయసు వచ్చింది. ఇంకా ఈ జీవితంలో. అందుకే దయచేసి మిమ్మల్ని కోరేది. పార్టీల వైఖరి, నాయకుల ఆలోచన సరళి ఆలోచించి ఓటేయాలి తప్ప ఆగమై ఓటు వేయొద్దని మనవి చేస్తున్నా. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో చర్చ పెట్టండి.. రాబోయే ప్రమాదాన్ని పసిగట్టండి.. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని చేకూర్చండి. సంజయ్ అడిగిన కోరికలన్నీ నెరవేరుస్తాం. వందశాతం చేయించే బాధ్యత నాది అని హామీ ఇస్తున్నా. సంజయ్‌ని పెద్ద ఎత్తున ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నానన్నారు ఈ సభలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ..

**- ఎలక్షన్ స్పెషల్ అబ్జర్వర్ అజయ్ నాయక్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

శాసన సభ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మేరకు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్( రిటైర్డ్), ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా లు అన్నారు. ఆదివారం రోజున జిల్లాకు చేరుకొని ఐడిఒసి లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారిణి, రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శ కంగా నిర్వహించాలని అన్నారు. అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లా లోని ఎన్నికలకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎపిక్ కార్డుల పంపిణీ, కమ్యూనికేషన్ ప్లాన్, మైక్రో పరిశీలకులు, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఈవిఎం ల రాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్స్, ఎంసిసి టీమ్, సి విజిల్, ఫిర్యాదులు, జిల్లా గ్రీవెన్స్ సెల్, తదితర అంశాలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన జిల్లా కంట్రోల్ రూం ను వారు సందర్శించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, హెచ్. బసవ రాజేంద్ర, పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, ఎస్పి సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**సూర్య చొప్పదండి**



డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భాంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 జయంతి సందర్భంగా 2015 నవంబర్ 19 నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. యావత్ భారత దేశ ప్రజల పవిత్ర గ్రంథం అయిన భారత దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రతి భారతీయుడు యొక్క ప్రాథమిక బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గంగయ్య, సుధాకర్,జహీర్, నారాయణ, రాజు, నరేందర్, శంకరయ్య, చంద్రశేఖర్,హరీష్, అనిల్,రమేష్, కిరణ్, సందీప్,అనిల్, వంశీ నాగరాజు, చందు, సాగర్, కళ్యాణ్, నరేష్ రావణ్, ప్రేమ్, సాయి, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం..

**సూర్య ఇల్లందకుంట**



మండలంలోని పాతర్ల పెల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో దళితవాడలో గడ పగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని కారు గుర్తుకే ఓటు వేయాలని మూడవసారి కెసిఆర్ ముఖ్యమంత్రి చేయాలని కోరుతూ ప్రచారం చేశారు టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ్ మల్లయ్య ఎంపీటీసీ ఎక్కడి సంజీవరెడ్డి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఉప సర్పంచ్ గణేష్ బిఆర్ఎస్ నాయకులు రామ్ చంద్రమౌళి ఎడ్ల దేవేందర్ రెడ్డి బైరెడ్డి రవీందర్ రెడ్డి బైరెడ్డి అమ్మిరెడ్డి సమ్మిరెడ్డి రామసుమన్ చల్లూరి కృష్ణ చిరంజీవి యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వీణవంకలో ఉదయనందన్ రెడ్డి ప్రచారం

**- 500 బైకులతో ఘనంగా ర్యాలీ**

**సూర్య, వీణవంక**



ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని యుప్ టీవీ సీఈవో ఉదయ్ నందన్ రెడ్డి బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల పరిధిలోని మామిడాల పల్లిలో వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రచార రథంపై మామిడాలపల్లి, చల్లూరు, ఐలాబాద్, కిష్టంపేట, కోర్కల్, శ్రీరాముల పేట, రెడ్డిపల్లి, వీణవంక, నర్సింగాపూర్, వల్భాపూర్ వరకు సూమారు 20 కిలోమీటర్లు రోడ్ షో నిర్వహించారు. ప్రతి వీధి తిరుగుతూ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కి ఓటు వేయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. యుప్ టీవీ సీఈవో ఈ భారీ ప్రచారయాత్రలో పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బీజేపీ జెండాలు పట్టుకొని, సుమారు 500 బైకులతో జై ఉదయనందన్ రెడ్డి, ఉదయ్ నందన్ రెడ్డి న్యాయకత్వం వర్ధిల్లాలి అంటూ ప్రధాన వీధులన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, నరసింహారాజు, పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్ యాదవ్, దాసరపు ప్రభాకర్, చిన్నాల ఐలయ్య యాదవ్, కొమురయ్య, నరేష్ గౌడ్, వెంకటేష్, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**సూర్య మల్యాల**

74వ రాజ్యాంగ దినోత్సవం వేడుకల సందర్భంగా మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా వద్ద ఆదివారం మండల అంబేద్కర్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో న్యాయవాది బొల్లి కిషన్ మండల అంబేద్కర్ సంఘం నాయకులు ముప్పారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## గడప గడపకు బిఆర్ఎస్ నాయకులు ప్రచారం

**సూర్య మల్యాల**



మండలంలోని మాడంపలి గ్రామం లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేసుంకే రవిశంకర్ అత్యధికమైన మెజార్టీతో గెలవాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ సుంకే రవిశంకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతుగంగ మహేశ్వరి రవి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుచీకట్ల అశోక్ బిఆర్ఎస్ నాయకులుభూపతి రెడ్డి భూమేష్ విష్ణు విజయ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయవాది ముక్కెర రాజుకు " న్యాయ శ్రీ " అవార్డు ప్రధానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు హైదరాబాద్ మదర్ ఫౌండేషన్ " న్యాయ శ్రీ ' అవార్డు కు ఎంపిక చేసింది. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ అవార్డుల కార్యక్రమంలో ముక్కెర రాజు తరపున ఆయన కుమార్తె హైకోర్టు న్యాయవాది సాహితి, హైకోర్టు న్యాయమూర్తి ఎస్. నంద, భీంరావ్ యశ్వంత్ అంబేద్కర్ ల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ముక్కెర రాజు ను అభినందించారు.

## మద్యం పట్టివేత

**- నలుగురి పై కేసు నమోదు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన డాగు అశోక్ రెడ్డి, పాకాల శ్రీనివాస్ రెడ్డి లు శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన గాలేటి సురేందర్ 91 వేల విలువ గల మద్యాన్ని తీసుకరావాలని పై ఇద్దరినీ ఎపి 23 ఏఎఫ్ 6738 నంబర్ గల కారులో చల్లూరులోని వరం మద్యం షాప్ నుండి తీసుకెళ్తుండగా చల్లురు గ్రామ శివారులో తనిఖీ చేస్తుండగా పోలీసులు పట్టుకోగా ఎస్ఐ ఆసిఫ్ విచారణ పై నలుగురి పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు పూర్తి సంసిద్ధంగా ఉండాలి

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని లోని జాన్ విల్సన్ ఓపెన్ ఎయిర్ థియేటర్ హాలు నందు ఆదివారంనాడు పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి స్పెషల్ యాక్షన్ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గడిచిన నెల రోజుల్లో స్పెషల్ యాక్షన్ టీములు కమిషనరేట్ వ్యాప్తంగా ఎంతో అద్భుతంగా పనిచేశాయన్నారు. రాబోయే మూడు రోజులు ఎన్నికల ప్రక్రియకై చాలా కీలకమని, రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా సమస్యాత్మక మరియు సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో వారికి విధులు కేటాయిస్తామన్నారు. వీరికి అవసరమయిన రైట్ గేర్, ఇతర పూర్తి సామాగ్రిని చేకూర్చామని, విధుల్లో పూర్తి స్వేచ్ఛను కలిపించామన్నారు. ఎన్నికలవేళ ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు నివారించుటకు పూర్తి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికలవేళ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన ప్రణాళిక సిద్ధం చేశామని దానికి అనుగుణంగా ఆదేశానుసారం పూర్తి స్థాయిలో కేటాయించబడ్డ విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి.రాజు పరిపాలన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శేఖర్ బాబు, రజినీకాంత్, శ్రీధర్ రెడ్డి, సురేష్, స్పెషల్ యాక్షన్ టీముల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సానుభూతితో కాంగ్రెస్ కు ఓటు వేస్తే మనం సచ్చిపోతం

**- : కాంగ్రెస్ ను గెలిపిస్తే మళ్ళీ చీకటి రోజులే : - అభివృద్ధిని చూసి ఓటు వేయండి :**

**- అందరికీ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే రవి శంకర్ ను మళ్ళీ గెలిపించాలి - చొప్పదండి సభలో ఐటీ మంత్రి కేటీఆర్**

**సూర్య, చొప్పదండి**

ఒక్క అవకాశం ఇయ్యండి అంటున్న కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా సాగు నీరు, కరెంట్ ఇవ్వని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ విమర్శించారు. చొప్పదండిలో బిఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ కు మద్దతుగా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో మనుషులు చనిపోతే అంత్యక్రియల కోసం కరెంట్ కోసం ఫోన్లు చేసే వారని గుర్తు చేశారు.అలాగే కరెంట్ కోసం అర్ధ రాత్రి బావుల దగ్గర నిద్ర పోయేవారని అన్నారు. నాడు కరెంట్ ఉంటే వార్త ఇప్పుడు కరెంట్ పోతే వార్త అన్నారు. కరెంట్ ఎక్కడ ఉందని రేవంత్ రెడ్డి అంటున్నాడని, కరెంట్ కోసం బస్ పెడతా ఏ ఉరి కైనా వెళ్ళి కరెంట్ తీగలు పట్టుకోండి అప్పుడు తెలుస్తుంది కరెంట్ ఉన్నది లేనిది అని ఏద్దేవా చేశారు. కరెంటు కోతల వల్ల నాడు ఇన్వర్టర్లు ఉండేవి ఇప్పుడు కంపెనీ లు మూత పడ్డాయన్నారు.కాంగ్రెస్ పాలన లో మంచి నీళ్ళ





కోసం అడ పడుచులు బిందల తో ధర్నా చేసే వారని,ఇప్పుడు మిషన్ భగీరథ తో ప్రతి ఇంటికి త్రాగు ఇస్తున్నామని తెలిపారు. రైతు బందు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి,24 గంటల కరెంట్, ఆసరా పింఛన్ లు వంటి అనేక పథకాలు అమలు అవుతున్నాయన్నారు.చొప్పదండి కి నిధులు ఇచ్చిన ఘనత కెసిఆర్ దన్నారు.మహిళ కోసం కెసిఆర్ కొత్త పథకం సౌభాగ్య లక్ష్మి పథకం కింద 3 వేల రూపాయలను ఇవ్వ నున్నాడని తెలిపారు. ఆసరా పింఛన్ 5వేలకు పెంచుతామని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లో ఉన్నప్పుడు 24 గంటల కరెంట్,మంచి నీళ్ళు కెసిఆర్ కిట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.మోడీ పెద్ద మాటలు మాట్లాడుతున్నాడు 400 ఉన్న సిలిండర్ ను 1200 లకు పెంచిన ఘనత మోడీ దన్నారు.కెసిఆర్ మళ్ళీ గెలిస్తే సిలిండర్ 400 కే ఇస్తాడని తెలిపారు.కెసిఆర్ వ్యవసాయ విధానం తో దేశంలో వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ 1 అయిందన్నారు.దేశానికి బువ్వ పెట్టె స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారు.జనవరి లో కొత్త రేషన్ కార్డులు ఇస్తాం అని, అన్నపూర్ణ పథకం పేరుతో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం ఇస్తామని,తెల్ల కార్డు ఉంటే 5 లక్షల కెసిఆర్ భీమ ఇస్తాం అని తెలిపారు. రేవంత్ రెడ్డి 10 హెచ్ పి కరెంట్ మోటార్ తో నీళ్లు పారించుకోవచ్చని అంటున్నాడని,10హెచ్ పి మోటార్ లు రైతులకు ఉంటాయా అని కేటీఆర్ ప్రశ్నించారు.73 వేల కోట్ల రూపాయల తో 70 లక్షల రైతులకు రైతు బందు ఇచ్చిన కెసిఆర్ కావాలా రైతు బందు వద్దు అంటున్న కాంగ్రెస్ కావాలా అని ప్రశ్నించారు. కరెంట్ ఉంటే కాంగ్రెస్ ఉండదు కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని పేర్కొన్నారు. 5 గంటల కరెంటు కావాలా లేక 24 గంటల కరెంట్ కావాలా ప్రజలు తేల్చుకోవాలన్నారు. కెసిఆర్,రవిశంకర్ ను బూతులు తిట్టుడు తప్ప కాంగ్రెస్ వారు ఏమి చేయలేదన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు కావాలంటే కార్ గుర్తు కు ఓటు వేయాలని పిలుపు ఇచ్చారు.చొప్పదండి నియోజకవర్గం బాగు పడాలంటే కార్ గుర్తుకు ఓటు వేయాలని, రవిశంకర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా వచ్చి లక్ష కోట్లు నష్టం వచ్చినా సంక్షేమ పథకాలు ఆగలేదని తెలిపారు. చొప్పదండి లో ఇండ్లు లేని వారికి అందరికి ఇండ్లు కట్టిస్తాం అని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి సుంకె రవిశంకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయలక్ష్మి సాంబయ్య, జడ్పిటీసి మాచర్ల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల మరియు స్కై బెలూన్ వినియోగంపై నిషేదాజ్ఞలు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో సోమవారం నాడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాక సందర్భంగా, భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్ లు స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నుండి 12 కిలోమీటర్ల పరిధి వరకు, స్కై ఎయిర్ బెలూన్ లు 1 కిలోమీటర్ పరిధి వరకు వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు రేపు అనగా 27-11-2023. సోమవారం రోజు ఉదయం 6 గంటల నుండి 28-11-2023 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిసి సెక్షన్ 188, 121, 121(%ఖ%), 287, 336, 337, 338, అఫ్ %ఖూజ% 1860 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## పోస్టల్ బ్యాలేట్ ను విజయవంతం చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు వచ్చిన చిట్టచివరి వ్యక్తి వరకు వారి ఓటు హక్కును వినియోగించుకునే ఆవకాశాన్ని కల్పించి పోస్టల్ బ్యాలేట్ ను విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ఆదివారం రాత్రి కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మరియు కలెక్టరేట్ ఆడిటోరియంలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శాసన సభ ఎన్నికలలో బాగంగా ఉద్యోగులతో పాటు ఎసెన్సియల్ సర్వీసెస్ లో ఉన్నవారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలేట్ సదుపాయాన్ని కల్పించిందని అన్నారు. కరీనంగర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలేట్ కోరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 6 కౌ%శీ%టర్లను పరిశీలించారు. ఒక్క కరీంనగర్ ఆర్.ఓ కార్యాలయం ద్వారా పోస్టల్ బ్యాలెట్ కొరకు 5960 మంది నుండి దరఖాస్తులు వచ్చాయని, అందులో నిన్నటి వరకు 2022 మంది పోస్టల్ బ్యాలేట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఆదివారం సాయంత్రం 6:39 వరకు 870 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. సోమవారం నాటికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియకు చివరి రోజు కావడంతో అవసరమైతే రాత్రివరకు కూడా కౌ%శీ%టర్లను నిర్వహించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలేట్ వినియోగంలో ఓటర్లకు కలిగే సందేహాలను నివృతి చేస్తూ, వారికి ఇబ్బందులు కలుగకుండా ఇతర ఏర్పాట్లను సమకూర్చాలని తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్, మానకొండూర్, చోప్పదండి, హుజురాబాద్ నియోజక వర్గాలతొ పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడ మరియు ఇతర జిల్లా కౌ%శీ%టర్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రిటర్నింగ్ అధికారి కె. మహేశ్వర్, ఇంచార్జి సిఈఓ పవన్ కుమార్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి. సదానందం, తహసీల్లార్ లు నవీన్, రమేష్, ఇతర అధికారులు పాల్గోన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనా నెక్స్ లో ఘనంగా కార్తీక మాసోత్సవ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ లో పండుగ వాతావరణం తలపించే విధంగా ముందస్తు కార్తీకపౌర్ణమి ఉత్సవా లను "అల్ఫోర్స్ కార్తీక మాసోత్సవ్" పేరుతో ఏర్పాటు చేసినటువంటి వేడుకలను సంప్రదాయ బద్ధంగా వేదమంత్రోత్సారణల మధ్య అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి శివకేశవుల చిత్రపటానికి పూలమాల వేసి పూజను ఆచరించి విద్యార్థులకు కార్తీక మాస విశిష్టతను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కార్తీకమాసంలో అనేక పూజాది కార్యక్రమాలను సంబరంగా నిర్వహించడం జరుగుతుందని, చాలామంది కార్తీక మాసంలో వివిధ రకాలుగా దానాలను చేస్తారని తద్వారా వారు ఆనందమైన జీవితాన్ని గడుపుతారని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నదని చెప్పారు. మాసాలలో కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతికరమైనదని, శక్తివంతమైనదని చెప్పారు.వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు కార్తీక శోభ తలపించేవిధంగా నృత్యాలను చేశారు. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన "కార్తీక మాస మహత్యం" నాటిక అద్యంతం ఆకట్టుకున్నది. మరికొందరు విద్యార్థులు కార్తీకమాసం విశిష్టతను తెలిపేవిధంగా చేసినటువంటి దీపదానం, వనభోజనాలు, సత్యనారాయణ స్వామి వ్రతం, లక్ష్మిపూజ కార్యక్రమాలు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. సుమారు 20 మంది విద్యార్థులు పార్వతీ-పరమేశ్వరుల వేషధారణలో విచ్చేసారని, 200 మందికి పైగా విద్యార్థులు సాంప్రదాయదుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో నిర్వహించినటువంటి కార్తీక మహొూత్సవానికి మరింత వన్నె తెచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## "అల్ఫోర్స్" స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్ట్కు అనూహ్య స్పందన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లో గల అల్ఫోర్స్ వివిద బ్రాంచిలలో అల్ఫోర్స్ స్కాలర్షిప్ ఆప్టిట్యూడ్ టెస్టు నిర్వహించబడినదని అల్ఫోర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిద ప్రాంతాల నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ టెస్టు వ్రాయుటకు రావడం జరిగింది. 4753 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ పరీక్ష వ్రాయుటకు వచ్చారు. ఈ టెస్టు ద్వార మెరిట్ సాదించిన విద్యార్థులకు IIT, NEET రెండు సంవత్సరాల ప్రోగ్రాంలో స్కాలర్షిప్ ఇవ్వబడును. ASATకు మంచి స్పందన రావడం ఆనందంగా ఉన్నదని అన్నారు.ఈ స్కాలర్షిప్ టెస్టును వ్రాసిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందిచారు.

## అమిత్ షా సభ ఏర్పాట్లను పరిశీలించిన సిపి

**సూర్య జమ్మికుంట**



అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట పట్టణంలో సోమవారం కేంద్ర హొూం మంత్రి అమిత్ షా బహిరంగ సభను ఏర్పాటు చేశారు జమ్మికుంట డిగ్రీ కళాశాల మైదానంలో భారీ ఎత్తున జరగనున్న సభ కోసం బిజెపి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ప్రారంభించారు పోలీసు బందోబస్తు కోసం ఆదివారం కరీంనగర్ సిపి మహంతి కళాశాల మైదానానికి వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు సభా ప్రాంగణం తో పాటు కళాశాల మైదానాన్ని పరిశీలించి అధికారులకు సూచన చేశారు పార్కింగ్ కోసం అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు అనంతరం హొూం మంత్రి కోసం నాయన చెరువు కట్టపై ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పరిశీలించారు ఆయన వెంట డిసిపి శ్రీనివాస్ ఏసీపి జీవన్ రెడ్డి జమ్మికుంట సిఐ రమేష్ పలువురు పోలీసు అధికారులు ఉన్నారు

## పదేండ్లుగా అధికారంలో ఉన్నా రేషన్ కార్డు లో ఇవ్వలేరా...?

**- బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



పదేండ్లు గా అధికారంలో ఉన్నప్పటికీ అర్హులైన వారికి స్థానిక ఎమ్మెల్యే రసమయి రేషన్ కార్డు లు కూడా ఇప్పించలేకపోయాడని మాన కొం డూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఆరోపించారు. మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి,మల్లాపూర్, రామక్రిష్ణకాలనీ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేకపోతే ప్రభుత్వ పథకాలకు ఎలా అర్హత పొందుతారని ఆయన ప్రశ్నించారు.డబుల్ బెడ్రూమ్ లు, దళితులకు మూడేకరాల భూములు,దళిత బంధు ఇస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.దేశంలోని ప్రజలందరి సంక్షేమం కోసం పనిచేసే పార్టీ బిజెపి అని అన్నారు.రసమయి గెలిచినప్పటినుండి మానకొండూర్ నియోజకవర్గంలో ఎంతమాత్రం అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఏ గ్రామంలో చూసినా మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిజెపి ని గెలిపిస్తే ప్రతీ గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేత్రుత్వం లో రాష్ట్రం లో అభివృద్ధి జరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కు మద్దతుగా ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ జరగబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుతూ 57 డివిజన్ కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి ఆదివారం డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. అలాగే సోమవారం కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 12:30 గంటలకు జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు డివిజన్ ప్రజలంతా తరలిరావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి కుటుంబ సభ్యులతో సభకు రావాలని కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ అధ్యక్షురాలు కోటేశ్వరి , పోలింగ్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఫ్లాగ్ మార్చ్ ప్రతి ఒక్కరు
# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లో శనివారం రోజు జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల తో ఆర్మీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతం నుండి అంగడి బజార్ మీదుగా వెంకటేశ్వర స్వామీ దేవాలయం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు విద్యార్థులు, స్వాగతం పలుకుతూ పూలు చల్లుతూ మంగళ హారతులు ఇస్తూ శాలువాలతో సన్మానించారు. మున్నూరు కాపు సంఘం లో సమావేశం జరిగింది ఈ సమావేశం లో అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నవంబర్ ముప్పైవ తేదీన జరిగే ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును పూర్తి స్థాయిలో స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు.





ఎవరైనా భయభ్రాంతులకు గురి చేసిన బెదిరించిన మా దృష్టికి తీసుక రావాలని కోరారు. ఎలాంటి అసంగటిత సంగటనలు గురి కాకుండా చూడాలని అలాంటి వి ఏమైన మీ దృష్టికి వస్తె మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. మల్యాల, కొడిమ్యాల రెండు మండలలకు దాదాపు వంద మంది ఆర్మీ సైనికులు ఎన్నికల నిర్వహణ కోసం బందోబస్తు కు వచ్చారని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఎఫ్ సైనికులు మల్యాల సీఐ కోటేశ్వర్, కొడిమ్యాల ఎస్సై వెంకట్ రావు, మల్యాల ఎస్సైలు ఆర్మీ సైనికులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని విలీన గ్రామమైన ఏ కిన్ పూర్ లో ఆదివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశిరెడ్డి మోహన్ రెడ్డి, కౌన్సిలర్ బద్ది సుజాత -మురళి ల తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు ,అంబేద్కర్ యువజన సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు ,సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో మన దేశ రాజ్యాంగం రూపుదిద్దు కున్నదని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ సభ్యులు రాజ్యాంగాన్ని ఆమోదించారని ,1950 జనవరి 26 నుండి రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చిందని అన్నారు .ఈ కార్యక్రమంలో చొప్పరి శంకర్ ,బద్ది అభిమన్యు, జిన్న గంగ నరసయ్య ,ఉయ్యాల రంజిత్ కుమార్, మగ్గిడి ప్రవీణ్ ,బద్ది సుమన్, అంబటి కరుణాకర్, బైర స్వప్నకర్ ,రాస నవీన్, బైరరాజు,బద్ది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ద్వారా నిఘా పెంచిన పోలీసులు

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మేడిపల్లి మండల కేంద్రముతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో,ఇతర సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలు రిపేరు చేయించి నిరంతరం సీసీ కెమెరాల నిఘాను పెంచినట్లు మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడితే అట్టి వ్యక్తులను సీసీ కెమెరాల ద్వారా గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంటినుంచి ఓటేసిన వారు 1145 మంది

**సూర్య జగిత్యాల**

జిల్లాలో 80 ఏళ్ళు పై వయోవృద్ధులు,దివ్యంగులకు, 40 శాతం వైకల్యం ఉన్నవారికి ఇంటి నుంచే ఓటుహక్కు సౌకర్యం మొదటిసారిగా ఎన్నికల కమిషన్ కల్పించగా జిల్లాలో 1145 మంది వినియోగించుకున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఆయన అస్సోసియేషన్ కార్యలయంలో విలేకరులతో మాట్లాడారు.జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పకడ్బందీగా ఏర్పాటు చేసిన ఈ ఇంటి నుంచి ఓటింగ్ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గంలో 468 మంది,ధర్మపురి నియోజక వర్గంలో 303 మంది,కోరుట్ల నియోజకవర్గంలో 303 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ,వినియోగించుకున్న వృద్ధులను దివ్యం గులను అస్సోసియేషన్ తరపున అభినందించారు.ఈ నెల 30 న సైతం వయోవృద్ధులు,దివ్యంగులు,ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించు కోవాలని ఆయన కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాథం ,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్,పి.హన్మంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ,సయ్యద్ యూసుఫ్ బి.రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కు నివాళులు

**సూర్య జగిత్యాల**



రాజ్యాంగ దినోత్సవం పురస్కరిం చుకొని ఆదివారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజక వర్గ జన సేన పార్టీ ఇంచార్జి బెక్కం జనార్దన్, పట్టణ అధ్యక్షులు చింత సుదీర్, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు బొల్లి రాము, సారంగపూర్ మండల అధ్యక్షులు తోకల శ్రీధర్, ఎడమల జైపాల్ రెడ్డి, కంచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండి బషీర్ ఆధ్వర్యంలో ఘనంగా విశాఖ ట్రస్ట్ ఎండి జన్మదిన వేడుకలు



**సూర్య ఎండపల్లి**

మండలం లో ఎండి బాసీర్ భాయ్, ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి ఎక్స్ ఎంపీ గడ్డం వివేక్ సతీమణి, విశాఖ ట్రస్ట్ ఎండి గడ్డం సరోజ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి లు పంచుతు ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమం లో అంబరిపేట ఎంపిటిసి సుజాత రాజేశం, ఎండి. అబ్బీ,ఏలూకా రాజు, తనుగుల సత్యనారాయణ, నస్పూరి మల్లేశం, కాల్వ మల్లేశం, పోలోజు శ్రీనివాస్, బురగడ్డ శ్రీనివాస్, బుసరపు అశోక్ మరియి అభిమానులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో పని చేద్దాం

**- అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు**

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం..**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలలో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్ధవంతమైన సేవలందించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 74 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో AO అమర్నాథ్, RI జానీమియా, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, మల్లేష్, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిసెల పేట గ్రామంలో టీఆర్ఎస్ గడపగడప ప్రచారం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని గొడిషలపేట గ్రామంలో భారాసా పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజరిటీతో గెలిపించాలని ఆదివారం గడప గడప ప్రచారం చేశారు. భారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ్ముడు గెలుపు కోసం అక్క ప్రచారం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కి మద్దతుగా తన సోదరి డాక్టర్ సమత ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యేగా విద్యాసాగర్ రావు చేసిన సేవలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అనంతరం గ్రామంలోని పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఎంపిటిసి పొనగంటి వెంకట్, బి ఆర్ఎస్ నాయకులు దోమకొండ చిన్న రాజన్, పెద్ద లింగారెడ్డి, శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులు ఏకతాటిపైకి వచ్చి కేసీఆర్ కు అండగా నిలబడాలి

**- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ - బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించిన క్రైస్తవులు**

**సూర్య-గోదావరిఖని:** కుల, మత, వర్గ తేడా లేకుండా అన్ని మతాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ, రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్రంలోని అన్ని క్రైస్తవ సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుండడం హర్షనీయమని, రామగుండం నియోజకవర్గంలో కూడా క్రైస్తవులు ఏకతాటిపైకి వచ్చి కేసీఆర్ కు అండగా నిలిచి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు గార్డెన్స్ లో జరిగిన క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మనిషి తనను తాను ప్రేమించుకున్నట్టే సమాజాన్ని అంటే ప్రజలను ప్రేమించాలని చెప్పిన ఏసుక్రీస్తు బోధనలు తూచా తప్పకుండా పాటిస్తే మనతోపాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని వాస్తవ విషయాన్ని గమనించాలని కోరారు. రామగుండం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, కోరుకునే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి,



ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు ప్రభువు అనేక హింసలకు, అవమానాలకు గురయ్యాడని, స్వంత మనుషుల చేతులో హత్యకు గురైన చివరి నిమిషం వరకు ప్రజల కోసమే ఆలోచించిన సందర్భాన్ని చందర్ గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గం లోని ఒక కోటి రూపాయలతో క్రిస్టియన్ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, పాస్టర్లకు గౌరవ వేతనం కోసం అసెంబ్లీలో మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పేద క్రిస్టియన్ కుటుంబాలకు మైనారిటీ లోన్స్ ప్రభుత్వం అందిస్తుందని, గ్రేవ్ యార్డ్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, ప్రభువు నందు నిద్రించిన మృతుల అంతిమ యాత్రల కోసం పరదేశీ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే చందర్ తెలిపారు. క్రైస్తవ సమాజానికి ఎంతో అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించి హ్యాట్రిక్‌ను అందించాలని, రాష్ట్రాన్ని మరో ఐదేళ్లపాటు పాలించేందుకు అవకాశం కల్పించాలని క్రైస్తవ సమాజం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు బీఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో ఉన్న కోరుకంటి చందర్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని, ఆయన గెలుపుకు క్రైస్తవ సమాజం పూర్తిస్థాయిలో కృషి చేయాలని కోరారు. క్రైస్తవులంతా తమ అమూల్యమైన ఓట్లను చందర్ కు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని క్రైస్తవ మత పెద్దలు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు, పాస్టర్లు ప్రకాష్, థామస్, లాజరస్, ఐజయ్య, మహిపాల్, క్రైస్తవ మత పెద్దలు యాసర్ల రాజ్ కుమార్ (తిమోతి), ఆర్.జిమ్మిబాబు, దయానంద్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేసే నాయకుడికే మా మద్దతు

**- పుట్ట మధును గెలిపించుకుంటే అన్ని వర్గాల వారికి అభివృద్ధి**

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ**

**సూర్య మంథని రూరల్:** పేద ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ కు మా మద్దతు తెలుపుతున్నామని, పదవిలో ఉన్నా లేకున్నా పుట్ట మధు సేవలు మరువలేనివి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ ను గెలిపించుకుంటే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాధ్యమవుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ అన్నారు. ఆదివా రం మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామ పరిధిలో ఉన్న ఫంక్షన్ హాల్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం జాతీయ కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లో అగ్రకుల అభ్యర్థుల కుట్రలు ఎదురొడ్డి, అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సేవా దృక్పథానికి యావత్ దళిత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. ముఖ్యంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్



మంథని నియోజకవర్గ ప్రజల కోసం ఆయన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద కొనసాగిస్తున్నటువంటి సేవా పథకాలు అమోఘమని కొనియాడారు. గతంలో నిరుపేద మహిళలకు అన్నీ తనై తోడబుట్టిన అన్నగా పెళ్లిళ్లు చేసిన తీరు రాష్ట్రంలో సంచలనంగా మారిందని గుర్తు చేశారు. 260 పెళ్లిళ్లలో 150 మంది దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరయాని తెలిపారు. కరోనా లాంటి కష్ట సమయంలో రక్తసంబం ధీకులు దగ్గరకు రావడానికి భయపడినటువంటి తరుణంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఇంటి పెద్దగా ప్రజల బాగోగులు చూసుకున్నారని గుర్తు చేశారు. చదువుకునేటువంటి విద్యార్థి మధ్యలో చదువు ఆగకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గ మొత్తం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని సొంత ఖర్చులతో అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఆర్థికంగా చితికిపోయి ఉన్నటువంటి దళిత వర్గాల్లో దళిత బంధు పథకం ద్వారా ఎన్నో దళిత కుటుంబాల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సంతోషాలు నింపాలని గుర్తు చేశారు. చరిత్రను విస్మరించ కూడదని ఉద్దేశంతో మహనీయుల విగ్రహాలు నెలకొల్పిన ఘనత బహుజన బిడ్డ అయిన పుట్ట మధుకర్ కే సొంతమని వారు పేర్కొన్నారు. దివ్యాం గులకు ఉపకరణాల అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛనులో అవకాశం కల్పించారు. మరి ఒక్కసారి ఆశీర్వ దించి ఆయనను అసెంబ్లీకి పంపిస్తే మంథని నియోజక వర్గాన్ని రాష్ట్రస్థాయిలో గణనీయంగా అభివృద్ధి చేస్తారని నమ్మకం మాకు ఉందని తెలియజేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పైన అభిమానం చాటుకొని ఆయనను అసెంబ్లీకి పంపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల ఓంకార్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకు%శీ%ట్ల మహేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సంతోష్ మాదిగ, భూపాలపల్లి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి శిలపార హరీష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో నాణ్యత లేని ఫ్రీ కరెంట్ ఇచ్చిండ్లు

**- లో ఓల్టేజీతో రైతులు ఇబ్బంది పడ్డది వాస్తవం కాదా. - 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడమే బీఆర్ఎస్ లక్ష్యం - ఎన్నికల ఇంచార్జీ, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి**

**సూర్య మంథని:** ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఫ్రీ కరెంటు ఇచ్చినా నాణ్యత ఉండేది కాదని ఎన్నికల ఇంచార్జీ, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉచిత కరెంటు ఇచ్చినా రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేయకపో వడంతో లో ఓల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతే వారం రోజుల పాటు రైతులు అవస్థలు పడ్డారని ఆయన గుర్తు చేశారు. రైతులంతా కలిసి కొంత డబ్బులు జమ చేసి ట్రాన్స్‌ఫార్మర్‌లు బాగు చేయించుకుని పంటలు సాగు చేసుకున్నారని ఆయన అన్నారు. ఆనాడు సకలజనుల సమ్మెను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లారో అదే రీతిలో సకల జనుల సంక్షేమం కోసం గొప్పగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ఈనాడు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న



పరిస్థితులు లేవని, 24గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని, ఎక్కడా అంతరాయాలు, లో ఓల్టేజీ సమస్యలు లేవన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13500మెగావాట్లు ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మన రాష్ట్రానికి 2280మెగావాట్ల కరెంటు వచ్చింద న్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో 19లక్షల అగ్రికల్చర్ కనెక్షన్‌లు ఉండగా 86లక్షల డొమెస్టిక్ కనెక్షన్‌లు ఉన్నాయని తెలిపారు. తొమ్మిదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో 18657మెగావాట్ల అవసరం అవుతుండగా, 27లక్షల మోటార్లు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం 24గంటల ఫ్రీకరెంట్ కోసం రూ.4లక్షల12వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వివరించారు. ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24గంటల ఉచిత కరెంటు గురించి మాట్లాడుతు న్నబీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీల పాలిత రాష్ట్రాల్లోఎందుకు అమలుచేయడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగానికి, గృహ అవసరాలకు నాణ్యతమైన కరెంటు అందించాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నామని, గతంలో పంటల పొలాల వద్ద రైతులకు జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని నాణ్యతమైన విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు నిత్యావ సరంగా మారిన విద్యుత్‌ను నాణ్యతతో అంది స్తున్న చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌కే దక్కుతు ందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే విజన్ ఉన్న నాయకులు సీఎం కేసీఆర్ అని, అలాంటి నాయకుడి అండగా నిలిచి కారు గుర్తు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంథని మార్కెట్ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి ఉన్నారు







# బీసీలు బీఎస్పీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్** జనాభాలో 60శాతం ఉన్న బీసీలు పెద్దపల్లిలో బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉషకు మద్దతు ఇవ్వాలని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ చంద మల్లయ్య, కౌన్సిలర్ పోతని పురుషోత్తం కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశాలి సామజిక వర్గానికి చెందిన బీసీ బిడ్డ పెద్దపల్లి అసెంబ్లీ స్థానానికి బిఎస్పీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దాసరి ఉషకు పద్మశాలి సంఘం మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు బీసీ అభ్యర్థికి ఓటేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ పద్మశాలి సంఘం నాయకులు వేముల వెంకన్న, చిలగాని సుదర్శన్, సామల సత్యనారాయణ, బొద్దుల ఓం ప్రకాష్, బొద్దుల రమేష్, వేముల వెంకటేశ్వర్లు, వేముల సాగర్, బండారి రాజేశం, ఉడుత చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# దళిత కుటుంబాల్లో వెలుగు నింపిన మహానీయుడు కేసిఆర్

**- టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్** ఇంతకాలం సమాజంలో నిర్లక్ష్యానికి గురైన, అభివృద్ధికి దూరంగా ఉన్న దళిత కుటుంబాలను దళిత బంధు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగులు



నింపిన మహనీయుడు కేసీఆర్ అని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలంలోని ఇందిరా నగర్ లో ఎన్నికల ప్రచారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బందు పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ ను ఎంపిక చేసి హుజురాబాద్ లోని దళిత కుటుంబాల అభివృద్ధికి 10 లక్షల రూపాయలు కేటాయించి వారి వారి కుటుంబాల్లో వెలుగు నింపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రైతుల కోసం 24 గంటల ఉచిత కరెంటుతో పాటు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు పూర్తి న్యాయం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పేద ప్రజల కోసం కొత్త మేనిఫెస్టో తయారు చేశారని అన్నారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 3000 రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి 15 లక్షల పెంచామని, గ్యాస్ సిలిండర్ ను కూడా కేవలం 400 కి అందిస్తామన్నారు. దీంతో పాటు కేసీఆర్ ధీమా ఇంటింటికి భీమా అని రేషన్ కార్డు ఉన్న కుటుంబంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆగం కాకుండా ఉండేందుకు ఐదు లక్షల కూడా ఇస్తామన్నారు. మికిచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ వస్తున్నానని, మాట ఇస్తే తప్పేదే లేదని, మడమ తిప్పేది లేదని అన్నారు. చిన్న కోమటిపల్లి లోని నరసింహా స్వామి ఆలయాన్ని ఆధునికరిస్తానని, అలాగే పోచమ్మ గుడిని కూడా కట్టిస్తానని హామీ ఇచ్చారు. గత 15 ఏళ్లుగా హుజురాబాద్ నియోజకవర్గంలోనే ప్రజల మధ్య గడుపుతున్నానని, వారికి ఏ ఆపద వచ్చినా అన్న అంటే నేనున్నా అంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, దండం పెట్టి అడుగుతున్న 15 సంవత్సరాల నా కష్టాన్ని గుర్తించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఓటర్లకు అవగాహన కోసం విస్తృత ప్రచారం

**సూర్య, హుజురాబాద్**

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ అధికారులు ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 30న తెలంగాణ శాసనసభకు సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ, నిబంధనల ప్రకారం ఎన్నికలు శాంతియుతంగా, ప్రశాంతంగా జరగడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం విధులు నిర్వహిస్తున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 30న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ లో ప్రతి ఒక ఓటరు పాల్గొనే విధంగా వారికి ఓటింగ్ ప్రాధాన్యత, అవసరం, ఆవశ్యకత తెలిసేలా కిందిస్థాయి అధికారులతో చర్యలు చేపడుతున్నారు. ఓటర్లకు తమ ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉందో తెలియజేసే ఓటరు సమాచార పత్రాన్ని బిఎల్ఓ లు ఇంటింటికీ తిరిగి అందజేస్తున్నారు. దీనికి తోడు ఈనెల 30న తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకొని ప్రజాస్వామ్య విజయానికి చేదోడువాదోడుగా ఉండాలని తెలియజేసే స్టిక్కర్లను ప్రతి ఇంటికి అతికిస్తున్నారు. ఇంతే కాకుండా పట్టణాల్లో, గ్రామాల్లో, ప్రధాన కూడళ్ల వద్ద ఓటు హక్కును వినియోగించు కుందా మంటూ ఫ్లెక్సీలను ఏర్పా టు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు, రాజకీయ పార్టీలు కానీ ఇతర నాయకులు కానీ చేయకూడదు వివరించే ఫ్లెక్సీలు సైతం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఆయుధాల ప్రదర్శన గాని, నగదు పంపిణీ గానీ ప్రలోభాలకు గురి చేసే ఎలాంటి ప్రక్రియలు గాని, బెదిరించడం, మతాల ప్రచారం నిర్వహించడం ఓటర్లను తరలించడం, తదితర మైన వాటిని రాజకీయ పార్టీలు కానీ, వారి సంబంధీకులు కానీ చేస్తుంటే ఓటర్లు చైతన్యవంతులుగా మారి 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్పవచ్చని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇంతేకాక సివిఐజిఐఎల్ ఆప్ ను ఉపయోగించాలని, దానికి ఫోటోలను డౌన్ లోడ్ చేయాలని ఫ్లెక్సీలలో వివరిస్తున్నారు. పోలింగ్ మరో మూడు రోజుల్లో ఉండడంతో ఓటరు సమాచార పత్రాలను ఇప్పటికే ఇంటింటికి తిరిగి కిందిస్థాయి అధికారులు అందజేశారు. మార్పులు, చేర్పులు జరిగిన ఓటర్లకు సైతం వివరిస్తున్నారు. ఈనెల 30న పోలింగ్ జరిగే రోజున పోలింగ్ కేంద్రాల వద్ద గుర్తింపు పత్రాలు లాంటిది కలిగి ఉండాలని, విషయంపై బిఎల్వోలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పోలింగ్ బూత్ కి వెళ్లే ముందు ప్రతి ఒక్కరి వెంట ఓటర్ గుర్తింపు





కార్డు కానీ ఆధార్ కార్డు, జాబు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాసుబుక్, పాన్ కార్డు, స్మార్ట్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, పెన్షన్ డాక్యుమెంటు, యూనిక్ డిసిబిలిటీ, ఐడి సర్వీస్, ఐడి కార్డు, అధికారిక గుర్తింపు కార్డు, పాస్ పోర్ట్ లలో ఏవైనా ఒక్కదానిని తప్పనిసరిగా తీసుకొని వెళ్లాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో మొత్తం 35 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని కేంద్రాలకు విధులు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులకు శిక్షణ రెండు సార్లు ఇవ్వడం జరిగిందని ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్డేట్ చేస్తున్నట్లు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్. రాజు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్టు ఆయన తెలిపారు.



## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**సూర్య, హుజురాబాద్**



కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాల కార్యక్రమం వేద పండితులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏడాది అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని అయ్యప్ప దేవాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరపడం ఆనవాయితీ, దేవాలయ ఆవరణలో వేద పండితులు గుడా జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను జరిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రత కల్పం యొక్క విశిష్టతను, ఆవశ్యకతను, ప్రాధాన్యతను ఆయన భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ సహకారంతో పేదింటి అమ్మాయి వివాహం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న పేద ఇంటి అమ్మాయికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వివాహానికి కావలసిన సామాగ్రిని అందించారు.పట్టణానికి చెందిన ఓగాండి సోని D/o బ్రిమవ్ ల వారిది నిరుపేద కుటుంబమని FWCT కి సమాచారం తెలుపగా, ట్రస్ట్ వారు వెళ్లి వివరాలు తెలుసుకొని పెళ్లికి కావలసిన పెళ్లికూతురికి పట్టు చీర మరియు వంద మందికి సరిపడా భోజనం అందించారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఇప్పటివరకు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నలబై తొమ్మిదవ పేదింటి అమ్మాయిలకు వివాహ సామాగ్రిని అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్, మణిదీప్, మనోజ్ లు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎస్సారార్ కళాశాలలో అసెంబ్లి ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అదికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, కౌంటింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ఎజెంట్లకు, అధికారులకు కౌటింగ్ కేంద్రంలోని ప్రవేశించడానికి దారులు వేరువెరుగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

## ప్రలోభాల పర్వం షురూ..

**- మద్యం పెట్టెలు తరలింపు...**

**సూర్య జూలపల్లి**



సార్వత్రిక ఎన్నికల దృశ్య ఈనెల 30 తారీఖున జరిగే పోలింగ్ సందర్భంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఓటర్లను ఆకర్షించేందుకు కుల సంఘాల సభ్యులను, నాయకులను మచ్చిక చేసుకునేందుకు పట్టపగలే మద్యాన్ని యదేచ్ఛగా పెట్టెలను సరఫరా చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారుల స్పందన కరువై యదేచ్ఛగా మద్యం సరఫరా చేస్తున్నారని విపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నరని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని మద్యం షాపుల నుండి తరలించిన దృశ్యాలను సీసీటీవీ ఫుటేజ్ లలో పరిశీలిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు.

## కబ్జా కోర్లు కావాలో... ప్రశ్నించే గొంతుక కావాలో ఆలోచించండి

**- బ్రాహ్మణ, రెడ్డి, ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



"కరీంనగర్ ప్రమాదంలో పడింది. భూకబ్జాదారులు, చీటర్లు, అవినీతి కేసులున్న వాళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ పక్షాన పోటీ చేస్తున్నారు. నేను ధర్మం కోసం పోరాడుతున్న. ప్రజా సమస్యలపై పోరాడుతున్న. ఎటువైపు ఉంటారో ఆలోచించండి. అంతిమ నిర్ణయం మీదే" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. ఈ రోజు సాయంత్రం నుండి రాత్రి పొద్దుపోయే వరకు వివిధ కుల సంఘాల ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. తొలుత శుభమంగళ గార్డెన్స్ లో బ్రాహ్మణ సంఘీభావ సమావేశానికి హాజరయ్యారు. ఆ తరువాత బ్రుందావన్ గార్డెన్స్ లో రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి, అనంతరం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు.. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ మీరు ఒక్కసారి ఆలోచించండి... కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థికి కరీంనగర్ నియోజకవర్గం గురించి ఏమీ తెల్వదు. ఆయనకు పేదలకు ఏం చేయాలో, కరీంనగర్ ను అభివృద్ధి ఎట్లా చేయాలో తెల్వదు. తెలిసిందల్లా భూకబ్జాలు చేయడమే.. ఆయనపై 27 కేసులున్నయ్. అవన్నీ కబ్జా కేసులే... గంగుల కమలాకర్ పైన కూడా అవినీతి, అక్రమ ఆదాయ కేసులే ఉన్నయ్. గంగుల కమలాకర్, పురమళ్ల శ్రీనివాస్ ఎన్నడైనా మీకోసం కొట్లాడి జైలుకు పోయారా? మీ లెక్క నాకూ భార్యాపిల్లలున్నరు. మీరు హోటల్ కు, ఫంక్షన్లకు, సినిమాలకు పోతారు.. కానీ నేను భార్యాపిల్లలతో సినిమాలకు వెళ్లలేదు. ఫంక్షన్లకు పోలేదు.. మీకోసం కొట్లాడుతుంటే.. ప్రత్యర్థులు ఎవరు ఎప్పుడు ఏం చేస్తారో తెల్వని పరిస్థితి... పాతబస్తీలో సభ పెడితే నా భార్యాపిల్లలను చంపుతామని బెదిరించారు. ప్రజల కోసం ఎంతకైనా తెగించాలని నా కుటుంబాన్ని పక్కనపెట్టి సభ పెట్టిన అని అన్నారు.

## సంజయ్ కి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఇరవై మూడవ వార్డు కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి వార్డులో ఇంటి ఇంటికి వెళ్తూ సంజయ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బుచ్చిరెడ్డి బిఆర్ఎస్ మేనిఫెస్టోని ఇస్తూ, నమూనా బ్యాలెట్ ను చూపిస్తూ రెండో నెంబర్ పై ఉన్న కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్, శివచరణ్, గంగరాజం, వేణుగోపాల్, సాయి చరణ్, శేఖర్, నరేష్ మరియు మహిళలు పాల్గొన్నారు.

## కిట్స్ లో ఘనంగా ఎన్.సి.సి డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 75వ ఎన్. సి.సి డే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఎన్.సి.సి విద్యార్థులను చూస్తే ఎంతో గర్వంగా ఉందని, వారి వల్ల కళాశాలకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఎప్పుడు సమాజంలో ఎన్.సి.సి విద్యార్థులు ముందుండాలని, నలుగురికి సహాయం చేయాలని, వీరి వలన కళాశాలలో ర్యాగింగ్ పూర్తిగా నివారించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి డాక్టర్ కలం రవీంద్ర బాబు, పరేడ్ అధికారి, తెలంగాణ 9వ బెటాలియన్ అధికారి దుర్గారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ని గెలిపించండి

**- ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్**

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఎజెండాగా పెట్టుకొని పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ ని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డినీ మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వీణవంక మండలంలోని లస్మక్కపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసిఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కౌశిక్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ రైతన్నల కోసం ఆలోచించిన కేసిఆర్ కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసి మరి రైతులకు రైతు బంధు వచ్చేలా చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, లస్మక్కపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సంపత్, ఉపాధ్యక్షులు దాసరపు మురళి, వార్డ్ మెంబర్ దాసరపు శ్రీనివాస్, గోపు సమ్మిరెడ్డి, గోపు వెంకటరెడ్డి, మేకల కోమాల్ రెడ్డి, పురుమారెడ్డి కొండాల్ రెడ్డి, దాసారపు ఇసాక్, దాసరపు వేణు, గెల్లు ఓం ప్రకాష్ తదితరుల పాల్గొన్నారు.

## కౌంటింగ్ సెంటర్స్ ని సిద్ధం చేయండి..

**- జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఓట్ల లెక్కింపు కేంద్రంలోని పనులను వేగవంతం చేసి కౌంటింగ్ కు సిద్ధం చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఆదివారం రోజున నూకపల్లి లోని విఆర్కె కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం లో చేపడుతున్న పనులను రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 28 లోగా పనులను పూర్తిచేయాలని, ఏజెంట్లకు, అధికారులకు ఏర్పాటు చేసిన క్యు లైన్ లు తెలుపుతూ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, ఓట్ల లెక్కింపు కోసం టేబుళ్ళ ను సక్రమంగా అమర్చాలని తెలిపారు. కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి లెక్కింపు కేంద్రాల్లోని గదులను పరిశీలించారు. సి సి కేమరాలను భవనం చుట్టు బిగించాలని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, రిటర్నింగ్ అధికారులు దివాకర, నరసింహ మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి కేకలే

**- రాయి ఏదో? రత్నం ఏదో ప్రజలే నిర్ణయించాలి - సిట్టింగ్ ఎమ్మెల్యేను కేసుల వల్ల మార్చాం**
**- వేములవాడ సభలో సీఎం కేసీఆర్**

**సూర్య వేములవాడ**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామన్నారు.. ఆ రాజ్యం వస్తె ఆకలి కేకలు, చీకటి రాజ్యం వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి భారాస అధినేత కే. చంద్ర శేఖర్ రావు అన్నారు. వేములవాడలో ఆదివారం ప్రజా ఆశీర్వాదసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వేములవాడ చాలా చైతన్య వంతమైన, మేధావులు ఉన్న ప్రాంతం. 75ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రావాల్సి ఉంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పరిణతి వచ్చిన దేశమే అభివృద్ధి చెందుతుంది. రాయి ఎదో, రత్నం ఎదో ప్రజలు నిర్ణయించండి. తనకు ఈ ప్రాంతముతో అనుభందం ఉందని.. వేములవాడ రాజన్న ఆలయములో నా పెళ్లి



జరిగిందన్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు చాలా గొప్ప వ్యక్తి, కోర్ట్ కేసుల వల్ల అభ్యర్థిని మార్చడం జరిగింది. ప్రజల కోసం పుట్టిన పార్టీ బి.ఆర్.ఎస్ అన్నారు. 2001లో ఉద్యమం ప్రారంభిస్తే, మేము రాష్ట్రం ఇస్తామనీ 2004 లో పొత్తు పెట్టుకొని మోసం చేసింది. అనేక మంది విద్యార్థులు బలిదానం తర్వాత, సకల జనుల సమ్మె మొదలు పెట్టి కేసిఅర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో, అని ఉద్యమం చేస్తే



తెలంగాణ ను ఇచ్చారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన లో జరగని అభివృద్ధి 10 ఏళ్ల బి అర్ ఎస్ పాలనలో జరిగింది. పేద వాళ్ళు కనీసం రెండు పూటలు తిండి తినేలా పెన్షన్ ను ఇచ్చాము మరల గెలిస్తే 2వేల పెన్షన్ ను 5 వేలకు పెంచుతాము. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తెస్తాం అంటున్నారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్ టి ఆర్ తెలుగుదేశం పార్టీ ఎందుకు వచ్చింది. రెండు రూపాయలకు కిలో బియ్యం ఎందుకు వచ్చింది ఇందిరమ్మ రాజ్యం వస్తే మళ్లీ ఆకలి కేకలే అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు బందు దండుగ అన్నారు,ప్రభుత్వం నిధులు కే సీ అర్ దుర్వినియోగం చేస్తున్నారు అన్నారు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలు అంటున్నారు, కర్ణాటక ఉప ముఖ్య మంత్రి మా రాష్ట్రము లో 5 గంటలకు ఇస్తున్నాము అన్నారు. కాంగ్రెస్ అధికారం లో కి వస్తె ధరణి నీ రద్దు చేసి భూమాత అనే పోర్టల్ ను పెడతాము అంటున్నారు..అది భూ మాతనా...భూ మేతానా..ధరణి ద్వారా భు యాజమాన్య హక్కులు మీకే కల్పించాం ధరణి రద్దు అయితే దళారీలు పెరుగుతారు ఈ విషయాల మీద గ్రామాల్లో చర్చ చేయండి లేదంటే కైలాసం అట లో పెద్ద పాము మింగినట్లు అవుతుంది. లక్ష్మి నరసింహ రావు యువకుడు, వేములవాడ ముఖ చిత్రాన్ని కచ్చితంగా మార్చుతాడు.... అశీర్వదించండి అభివృద్ధి చేస్తాడని అన్నారు.

# కళ్యాణం.... కమనీయం...

**- శ్రీ లక్ష్మీనరసింహస్వామి**
**-పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనం**

సూర్య రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం భక్తుల గోవింద నామస్మరణల మధ్య సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ పరిసరాలు కోళాహ లంగా మారాయి. వేకువజా మున అర్చకులు స్వామి వారికి సుప్రభాత సేవా మేళతాళల మధ్య కాకడ హారతి, అభిషేకము, హారతి జరిపిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ కొమురె మంజుల-శంకర్ దంప తులు, సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రధానార్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తుల విగ్రహాలను ఉంచి వారికి మంగళ స్నానాలు, పంచామృతాభి,షేకాలు నిర్వహించారు. సాయంత్రం 6గంటల 1 నిమిషాలకు అశ్విని నక్షత్ర యుక్త గోధూళికా సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రెండు గంటల పాటు కళ్యాణం వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణో త్సవంను కనులారా తిలకించి పరవశించిపోయారు. వచ్చిన భక్తులు స్వామివారికి కట్న కానుకలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి కోవెల వద్ద బుధవారం నాడు తిరునాళ్ళు (జాతర)కు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో రానున్న క్రమంలో వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ తెలిపారు.



స్వామి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు చెలకల తిరుపతి, పొద్దుపొడుపు లింగారెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, బండారి నర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, గంధం మనోజ్, ఆకుల గగన్ చెలుకల శ్రీకాంత్, పూదరి మహిపాల్, ప్రజాప్రతినిధులు దర్శించుకొని స్వామి వారి ఆశీస్సులు ఎళ్ల వేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు దాసరి గంగరాజం, ఆకుల వెంకటి, తోపాటు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







## సూర్య రాజన్న సిరిసిల్ల

# రాజ్యాంగంలో ఓటు హక్కు కీలకమైనది

**సూర్య బోయిన్ పల్లి**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ అధికారి కంగా ఆమోదించిందనీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షత వహించిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ చేసిన నిర్విరామ కృషి వల్ల గొప్ప రాజ్యాంగం రాసుకోగలిగాము. భారత రాజ్యాంగం మనందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని ఇచ్చింది. రాజ్యాంగంలో ప్రతి పౌరునికి ఇచ్చిన ఓటు హక్కు చాలా విలువైనది. దీన్ని ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా వేసినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందనీ అన్నారు. తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించబడి, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 వసంతాలైనప్పటికీ భారతదేశం ఇంకా అనేక సామాజిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది. ప్రభుత్వ విధానాలతో ఇప్పటికీ కులతత్వం, మతత్వం వంటి సంకుచిత భావజాలు ప్రజల్లో వెంటాడుతున్నాయి. ప్రజలు మూఢనమ్మకాలతో మునిగిపోతున్నారు. ప్రజల్ని హేతుబద్ధమైన ఆలోచన, ప్రశ్నించే తత్వంతో నడిపించడానికి రాజ్యాంగం పట్ల ప్రభుత్వం విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించాలని ఒక ప్రకటనలో తెలిపారు

# రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్**
**- కలెక్టరేట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భారత రాజ్యాంగ విలువలను, ప్రాథమిక సూత్రాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ భారత రాజ్యాంగ ప్రవేశిక పత్రాన్ని చదివి జిల్లా అధికారులు, కలెక్టరేట్, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. దేశ అభివృద్ధికి రాజ్యాంగం దిక్సూచిలాంటిదని అన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని భావితరాలకు తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, కలెక్టరేట్ AO రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ కు పారిపోయిన ఈటలకు ఓటేస్తే వృధా.....!

### - అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డుపడలేదు - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



నమ్మి గెలిపించిన హుజురాబాద్ ప్రజలను వదిలి గజ్వేల్ కు పారిపోయిన ఈటల రాజేందర్ కు ప్రజలు ఓటు వేయడం వృధా అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ లో కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలుస్తూ వచ్చిన ఈటల రాజేందర్ ఇన్నాళ్లు ఏం అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. మూడేళ్ల క్రితం ఉప ఎన్నిక సందర్భంగా ప్రజలను సెంటిమెంటుతో ఓట్లు అడిగి గెలిచిన తర్వాత ముఖం చాటేసిన వ్యక్తి మాటలు ఎలా నమ్ముతామని ఆయన ప్రశ్నించారు. కేంద్రం నుండి నిధులు ఎన్ని తెచ్చారో ప్రజలకు వివరించాలని ఆయన సవాలు విసిరారు.

**- నిధులు తెస్తానంటే కౌశిక్ రెడ్డిని అడ్డుకున్నది ఎవరో చెప్పాలి.....**

రాష్ట్ర ప్రభుత్వం నుండి హుజురాబాద్ అభివృద్ధి కోసం నిధులు తెస్తామని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అంటే అడ్డుకున్నది ఎవరో ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన అన్నారు. ఎన్నికలు అనగానే బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు మోసపూరితమైన వాగ్దానాలు చేస్తూ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్లేనని, బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు ఓటు వేసినట్లేనని ఆయన అన్నారు. కేవలం అధికారంలోకి రావడం కోసం రెండు పార్టీల వారు శత్రువులుగా ఒకరినొకరు విమర్శించు కుంటారని, కానీ రెండు పార్టీలు దొందు దొందే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారని, ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు అండగా ఉంటానని ప్రణవ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే వ్యక్తులపై, వ్యాపారులపై కొన్ని పార్టీలకు చెందిన నాయకులు బెదిరిస్తూ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారందరికీ తాను అండగా ఉంటానని అన్నారు. వారి ఆటలు ఎన్నికల తర్వాత సాగవని ఆయన అన్నారు. హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. ప్రజలు ఆశించినట్లుగా ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, ఉప్పు శ్రీనివాస్, ఎండి. ఖాళీద్ హుస్సేన్, పుష్పలత, తౌసిఫ్, సాయి, నర్సింగ్, రవీందర్, అప్పల రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి గంగులకు ఎమ్మార్పీఎస్ మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గంగుల కమలాకర్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని... జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాలిపెల్లి శ్రీనివాస్ అన్నారు. నగరంలోని మీసేవ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ రమేష్ ఆదేశాల మేరకు ఇట్టి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. కులమతాలకతీతంగా బీఆర్ఎస్ పార్టీకి సహకారం లభిస్తోందని చెప్పారు. మాదిగలు అధిక సంఖ్యలో కరీంనగర్ జిల్లాలో నివసిస్తున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా మాదిగలంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని గుర్తుచేశారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే... దళితబంధు లాంటి పునరావృతమ వుతాయని చెప్పారు. ఇతర పార్టీలకు ఓటు వేయడం ద్వారా ఓటువృధా అవుతుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూకబ్జాలు చేశాడని ఆరోపించారు. బీజేపీ వర్గీకరణ పేరిట మరోసారి మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితులు లేవని... రాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ నేత మాతంగి రమేష్ అన్నారు. మంత్రి గంగులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. మతతత్వ పార్టీల ఉచ్చులో పడొద్దని... కులమతాలకతీతంగా గంగుల కమలాకర్ పేదలను చేరదీశారని తెలిపారు.విలేకరుల సమా వేశంలో కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి పెల్లి శ్రీనివాస్, గడ్డం కొమురక్క ,అమ్మిగళ్ల శ్రీనివాస్, కాశెట్టి శ్రీనివాస్, తీగలగుట్టపల్లి ,చామనపల్లి ఆంజనేయులు, మోదుంపల్లి సప్న ,ఒద్దిరాల కిరణ్ కుమార్, చామనపల్లి ఎల్లయ్య, కలువల అశోక్,సోమిడి గణేష్, గాలి పెల్లి బాలకృష్ణ, వడ్లూరి సతీష్, అజయ్, సిరిసిల్ల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# యాభై ఏళ్ళు పాలించి...ఏం చేశారు...

### - ఆరు గ్యారెంటీలతో ఇప్పుడేం చేస్తారు.
### - కాంగ్రెస్ ను నమ్మితే నట్టేట్ల ముంచుతరు...
### - దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు
### - మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య, వెల్గటూర్...**



యాభై ఏళ్ళు అధికారం ఇస్తే ఏం చేశారు...ఆరు గ్యారంటీ లంటూ .వచ్చినోళ్లు ఇప్పుడేం చేస్తారని.కాంగ్రెస్ ను నమ్మి ఓటు వేస్తే..నట్టేట్ల ముంచుడు కాయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఆదివారం వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి,కిషన్రావుపేట, సంకెనపల్లి, పైడిపల్లి ప్రజా ఆశీర్వాద ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళ హారతులు బతుకమ్మలతో, పంబాల కలకారులు, బ్రహ్మరథం పట్టి కిషన్రావుపేట పేట గ్రామనికి చిందిన యువకులు 100 బైక్ లతోని ర్యాలీ తో భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారంటీలు ఇచ్చిన 60 గ్యారంటీలు ఇచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలోనే ఉందని. ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్, బీసీ బంద్, మైనార్టీ బంద్, కెసిఆర్ కిట్టు, జిల్లాకు మెడికల్ కాలేజ్, గురుకుల పాఠశాల లను బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. అలాగే మండలంలో 11 గ్రామాలకు నిరందించే అందుకు మేడారం చెరువు నుండి రూ. 12.30 కోట్లతో గ్రావిటీ కెనాల్ పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు దీనివల్ల ఈ గ్రామాలు సస్యశ్యామల మౌవుతాయని ప్రజలకు తెలిపారు. మళ్లీ బిఆర్ఎస్ కు ఓటు వేస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా ఉండాలని కోరారు. దళిత జీవితాల్లో వెలుగులు నింపేందుకు సి ఎం కేసీఆర్ దళిత బందు పథకాన్ని హుజురాబాద్ తరహాలో ధర్మపురి నియోజకవర్గంలో ఆందరికి ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కున్నమల్ల లక్ష్మి జెడ్పిటిసి బి సుధారాణి రామస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి దొరిశెట్టి వెంకటయ్య, సర్పంచులు బోడకుంటి రమేష్, మెరుగు కొమురయ్య, ముల్కల గంగారాం, గంగుల నాగేష్, ఎంపీటీసీ పెద్దూరి హారిక భరత్, మూగల రాజేశ్వరి సత్యం, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు రంగారావు, గంధ్ర నర్సింగరావు, పొనుగోటి రామ్మోహన్రావు,చుక్క శంకర్ రావు, పార్టీ అధ్యక్షులు చల్లూరి రామచంద్రన్ గౌడ్,మహిళ సంఘం అధ్యక్షురాలు సింధూజా రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఉపాధ్యక్షులు గుండ జగదీశ్వర్, రంగు తిరుపతి గౌడ్, గాజుల బానిష్,బొడ్డు సంతోష్,ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు,ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు,యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరన్న... జరభద్రం

రాబందులు. గద్దలు
ఒకే చెట్టుకు చేరుకుంటాయి
ఒకే గూటిని పంచుకుంటాయి.
ఏజెండాలు విడిచి
ఒకేదిశగా విహరిస్తాయి
ఒకే నివాదం నోటికి ఎత్తుకుంటాయి..
ఇవి ఆశమాపే పక్షులు కాదు సుమీ..!
రంకు నేర్చిన రాజకీయ పక్షులు రంగులు మార్చే పదవి కాంక్షులు
నమ్మకద్రోహం వీటి నైజం
దోచుకు తినడమే వీటి ఇజం
అవసరం (డబ్బు) కోసం
కొంగలా కొత్త జపం చేస్తాయి. కోయిలలా ప్రగతి రాగం ఆలపిస్తాయి.
చిలుకలా సంక్షేమ మాటలు వల్లిస్తాయి.
పావురంలో శాంతి మంత్రం జపిస్తాయి.
ఈ బహురూపులా పక్షులను నమ్మి నెత్తికెత్తుకుంటావా..ఇక అంతే..
తరతరాల కట్టు బానిసను చేసి
దేహ రక్తం పీల్చి పిప్పి చేస్తాయి.
నోట నాలుక లేని అమాయక పిట్టలు
కాస్తంత అప్రమత్తం సుమీ.....
ఓటరన్న... జరభద్రం సుమీ.......!



**రచయిత:**
**జక్కం సురేష్ యం.ఏ., బి.ఎడ్**

# బండి సంజయ్‌కి ఇన్ని కోట్లు ఎక్కడివి.

### - భార్య పుస్తెలు అమ్మి పోటీ చేశానన్నాడు, - అవినీతిపరుడివి కాకుంటే అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించారు.
### - ఓట్లు వేయించుకొని మాయం అయ్యే వ్యక్తి బండి సంజయ్. - కెసిఆర్ ను ఓడిస్తే మళ్ళీ ఆంధ్రోళ్ల పాలనే.
### - కెసిఆర్ ను ఓడించేందుకు దొంగలంతా ఏకమయ్యారు.
### - కాంగ్రెస్ దొంగకు ఓటేస్తే మీ భూములు మాయం చేస్తాడు. - ఒక్క ఓటు తప్పు జరిగితే యాభై ఏళ్ల దరిద్రం చుడాల్సి వస్తది.
### - బీజేపీ కాంగ్రెస్ లకు ఓటేస్తే మళ్ళీ తెలంగాణలో చీకట్లే. - బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్.

**సూర్య,కరీంనగర్ రూరల్**



గత ఎన్నికల్లో తన భార్య పుస్తెలు అమ్మి పోటీ చేశానని చెప్పుకున్న బండి సంజయ్ కు నేడు కోట్ల రూపాయలు ఎక్కడ నుండి వచ్చాయని, అవినీతి పరుడివి కాకుంటే నిన్ను అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించారో చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం ధుర్షెడ్, ఇరుకుళ్ళ గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్థులు డప్పు చప్పుళ్లతో గంగుల కు ఘన స్వాగతం పలుకగా మంత్రి ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవి ఇస్తే కోట్ల రూపాయలు వసూళ్లు చేసి నేడు ఓటుకు ఇరవై వేలు ఇచ్చి గెలిచేందుకు చూస్తున్నాడని అన్నారు. మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మాయం అయ్యే వ్యక్తి బండి సంజయ్ అని, ఎంపీగా గెలిచే నాలుగున్నరేళ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ను ఓడించేందుకు దొంగలంత ఏకమయ్యారని, కెసిఆర్ ను ఒడిస్తే మళ్ళీ ఆంధ్రోళ్ల పాలన వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్ద దొంగ అని ఆయనకు ఓటేస్తే మీ భూములు మాయం చేస్తాడనీ అన్నారు. ఆంధ్రా నాయకులు బీజేపీ కాంగ్రెస్ రూపంలో ఒక్కటయ్యారు అని వాళ్ళని నమ్మి ఓటు వేస్తే తెలంగాణలో మళ్ళీ కరెంటు కోతలతో చీకట్లేనని అన్నారు. ఓటు పవిత్రమైనదని ఒక్క ఓటు తప్పు జరిగితే యాభై ఏళ్ల దరిద్రం చూడల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోసారి కెసిఆర్ చేతులను బలోపేతం చేసి తెలంగాణను కాపాడుకోవాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

